# శ్రీవైభవలక్ష్మీ పూజావిధానము

విక్టరీ



# శ్రీ వైభవలక్ష్మీ పూజావిధానం

విక్టరీ పబ్లిషర్స్

డోర్. నెం. 30-17-3ఎ, వారణాశివారి వీధి, సీతారాంపురం,
విజయవాడ- 520 002. ఫోన్ : 0866 - 2444156.

ఓమ్

శ్రీరస్తు శుభమస్తు అవిఘ్నమస్తు

# వైభవలక్ష్మి పూజా విధానము



**ప్రతి శుక్రవారం రోజున చేయవలసిన వ్రత కథ**

**8 శుక్రవారాలు పాటించే వివరాలతో**



## వైభవలక్ష్మి భక్తులకు ముఖ్యమైన గమనిక

వైభవలక్ష్మిపూజ చేయాలనుకున్న భక్తులు ఈ **వైభవలక్ష్మీపూజా విధానం** పుస్తకములను 9 కాపీలు కొని కలశం వెనుక ఒక పుస్తకమును ఉంచి, మిగతా 8 పుస్తకములను పూజించి, పూజ అనంతరం తాంబూలంతో వాటిని 8 మంది ముత్తైదువులకు ఒక్కొక్క పుస్తకం చొప్పన దానం చేయవలయును. కలశం వద్ద ఉంచిన పుస్తకం తమ వద్దనే ఉంచుకొనవలెను. ఇట్లు చేసినయెడల పుత్రపౌత్ర సంపదాభివృద్ధి కలుగును.

# వైభవలక్ష్మీ వైభవం

లక్ష్మీదేవి అవతారాలు ఎనిమిది. వీరినే అష్టలక్ష్ములు అంటారు. ఈ అష్టలక్ష్మీ అవతారాలలో వైభవలక్ష్మి అవతారం ఒకటి. ఈ వైభవలక్ష్మి అవతారానికి ఒక ప్రత్యేకత ఉన్నది. ఈ వైభవలక్ష్మీ నాల్గు హస్తములతో శోభించే రూపం. నయన మనోహరంగా ఇరువైపుల ఎల్లవేళల గజేంద్రులు ఈ మహాలక్ష్మికి అభిషేకం చేస్తుంటాయి. ఒక హస్తమున ఎర్రని తామర పూలతో ధన సంపదలనిస్తూ, రెండవ హస్తమున అభయ మిస్తుంటుంది. ఈ అభయ, ఐశ్వర్యాలతో సాగే మహాతల్లే వైభవలక్ష్మి అని పిలువబడుచున్నది. 'విభవ' మనగా ఐశ్వర్యం. ఈ వైభవాన్ని కలుగజేసే మహాతల్లి కనుక ఈమె వైభవలక్ష్మిగా ఎన్నో యుగాల నుండి ప్రఖ్యాతి ఉన్నది.

ఈ వైభవలక్ష్మి వ్రతాన్ని భారతదేశములో అనేకచోట్ల వేలమంది భక్తులు కొన్ని వందల సంవత్సరాల నుండి ఈ సులభమైన పూజావిధానాన్ని ఆచరించి, ధన,వస్తు,వాహనాదులతో సుఖసంతోషాలతో జీవిస్తున్నారు. ఈ వ్రతము ఆచరణలో మంత్రతంత్రాలకన్నా భక్తి శ్రద్ధలే ముఖ్యము. ఈ వ్రతం భక్తి శ్రద్ధలతో ఆచరిస్తే సాధించలేనిదంటూ ఏమిలేదు.

బంగారం, వెండి, రాగి, ఇత్తడి లేక ఏదో ఒక పాత్ర (తీర్థపు చెంబు)ను శుభ్రపరచి, దానికి పసుపు పూసి, కుంకుమబొట్లుపెట్టి, అందులో మంచినీళ్ళు పోసి నాల్గువైపులా తమలపాకులు బయటకు కనుపించునట్లు ఉంచాలి. దీనినే 'కలశం' అంటారు. ఈ కలశంలో మీవద్ద నున్న బంగారు, వెండి వస్తువులు వేయాలి. వేలి

ఉంగరం అయినా ఫరవాలేదు. ఏదిలేని ఎడల రెండు పసుపు కొమ్ములు కలశంలోవేసి ఆ కలశమును వైభవలక్ష్మిగా భావించాలి. భక్తిశ్రద్ధలతో ఈ పూజ చేయాలి. ఈ పూజచేసి భక్తులందరును తమతమ అభీష్టములను సిద్ధింప చేసుకొని సుఖశాంతులతో జీవితాన్ని గడపవలసినదిగా మా మనవి.

## శుభప్రదమైన వైభవలక్ష్మి మహాత్మ్యము

జగన్నాటక సూత్రధారియైన శ్రీమన్నారాయణుని శ్రీదేవి, శ్రీమహాలక్ష్మి. ఆ మహాలక్ష్మి కరుణాకటాక్ష వీక్షణాలు సర్వమానవాళికి శ్రీరామరక్ష. ఆ మహాలక్ష్మి సిరిసంపదలు, శాంతి సౌభాగ్యాలొసగే జగన్మాత. ప్రకృతి స్వరూపిణియైన జగజ్జననిని పూజించి మన ప్రాచీనులు ఆ తల్లి కరుణాకటాక్షాలతో ధన, ధాన్య,వస్తు, పశు సంపదలతో నిత్యకళ్యాణముగా అభివృద్ధి చెందారు.

ఈ వైభవలక్ష్మి పూజ ఒక ప్రాంతానికే పరిమితం కాదు. హిమాలయముల నుండి కన్యాకుమారి వరకు ఈ పూజ ఆచరిస్తున్నారు. ఈ పూజచేయటానికి వారు, వీరు, చిన్నా, పెద్దా, ఆడా మగా అనే తారతమ్యము, వయో పరిమితి ఏమీలేదు. ప్రతి ఒక్కరూ చేయదగిన అద్భుత నిదర్శనాలిచ్చే సాధారణపూజ. ఇది ఎల్లకాలం చేయదగిన పూజ.

కృతయుగము, త్రేతాయుగము మరియు ద్వాపరయుగాలలో దేవాది దేవతలు, కశ్యప, అత్రి, భృగు, అగస్త్యుడు ఇంకా ఎంతోమంది మహామునులు అందరూ వైభవలక్ష్మిని పూజించి తరించారు. ఆనాటి నుండి

ఈనాటి వరకు ఈ తల్లిని భక్తి శ్రద్ధలతో పూజించే ప్రతివారికి వైభవలక్ష్మి అష్ట ఐశ్వర్యాలు, భోగభాగ్యాలు ఇంకా ఎన్నో సమకూర్చి, ప్రతినిత్యము తన చల్లని చూపులచేత కరుణాకటాక్షం మనమీద ప్రసరింపచేస్తుంది.

## వైభవలక్ష్మి పూజ - ముఖ్య విషయాలు

- వైభవలక్ష్మి పూజను ఆడా,మగా,చిన్నా,పెద్దా, అనే భేదాలు లేకుండా అందరూ అన్ని రోజులలో చేసుకొనవచ్చును.
- వివాహమైన స్త్రీలు ఈ వైభవలక్ష్మి పూజ చేస్తే వారి దాంపత్య జీవితం సుఖమయమవుతుంది.
- అవివాహిత స్త్రీలు వైభవలక్ష్మిపూజను ఆచరిస్తే సద్గుణ సంపన్ను, ధనవంతుడు అయిన భర్తను పొందగలరు. పిల్లలు పూజిస్తే విద్యాబుద్ధులు సమకూరుతాయి.
- ఇంటియజమాని తన కుటుంబ సభ్యులతో ఈవ్రతం ఆచరిస్తే ధన, కనక, వస్తు వాహనాదులతో సుఖప్రదమైన జీవనం కొనసాగిస్తాడు.
- బంధుమిత్రులతో కలిసి సామూహికంగా పూజిస్తే ఫలితం రెట్టింపు అవుతుంది. ఆ ఇల్లు సుఖసంతోషాలతో తేలియాడుతుంది.
- ప్రతిశుక్రవారం సంధ్యాసమయంలో (సాయంత్రం) ఈపూజ చేయుట చాలా మంచిది. సమయం కుదరకపోయిన యెడల సమయానుకూలముగా చేయవచ్చును. ఇందులో తప్పేమిలేదు.

- 'వైభవలక్ష్మి' పటాన్ని (అంటె మీ చేతిలోనున్న ఈ పుస్తకము)ను కలశము వెనుక భాగమున ఉంచవలెను.
- ప్రతిరోజు ఉదయం ప్రాతఃకాలంలో శ్రీలక్ష్మీస్తోత్రమును పఠించుట మంచిది.
- ఈ వైభవలక్ష్మి వ్రతాన్ని ఆచరించే సమయంలో ఏ ఇతర విషయాలపై దృష్టిపెట్టక, భక్తి శ్రద్ధలతో వైభవలక్ష్మి (అంటే మీముందున్న కలశం) వైపే మనస్సును లగ్నం చేసి ఉంచవలెను. వేరే ఆలోచనలతో పూజిస్తే ఫలితం దక్కదు.
- బాల, బాలికలు ఈ వ్రతం చేయడంవలన–మంచి విద్యాబుద్ధులు, సద్గుణాలు అలవాటవుతాయి. వారి భవిస్యత్తు బంగారుబాట అవుతుంది.
- పెండ్లికాని కన్యలు ఈ వ్రతాన్నాచరించడంవలన, వారికి త్వరలోనే చక్కటి సంబంధాలు కుదిరి వివాహాలు జరుగుతాయి.
- వివాహితలయిన గృహిణులు ఈ వ్రతం చేయడం వలన–శ్రీవారికి క్షేమం, కుటుంబ శాంతి, సుఖ సౌభాగ్యాలూ, సత్సాంతానమూ కలుగుతాయి.
- ఈ వ్రతాన్ని భార్యాభర్తలు ఇద్దరూ కలిసి ఆచరించినట్లయితే–అనుకూల దాంపత్య సౌఖ్యాన్నీ, యోగ్య సంతానాన్నీ, అయిశ్వర్యాభివృద్ధినీ పొందుతారు.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Sri+Vaibhava+Lakshmi+Pooja+Vidhanam**

* * *